క్లుప్తంగా

అభివృద్ధికి మారుపేరు కాంగ్రెస్

● డీసీసీ ఉపాధ్యక్షుడు నర్సింహారెడ్డి



నర్మెట: బడుగు బలహీణ వర్గాల అభివృద్ధికి మారుపేరు కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని, సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికల హామీలను ఒక్కొటిగా అమలు చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారని డీసీసీ ఉపాధ్యక్షుడు గంగం నర్సింహారెడ్డి అన్నారు. డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి ఇచ్చిన ఎన్నికల హామీలో భాగంగా రూ.15 లక్షల ఎస్‌డీఎఫ్ నిధులతో మండల కేంద్రంలో నిర్మించ తలపెట్టిన మార్కండేయ పద్మశాలి భవన నిర్మాణానికి శుక్రవారం సంఘం నాయకులతో కలిసి గంగం నర్సింహారెడ్డి భూమిపూజ నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ మండలశాఖ అధ్యక్షుడు రాజబోయిన లక్ష్మీనారాయణ, మహిళా అధ్యక్షురాలు దేవులపల్లి భాగ్యలక్ష్మి, సీనియర్ నాయకులు బాల్‌సింగ్, వలబోజు శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి విరాళం



నర్మెట: మండలకేంద్రంలోని కాకతీయుల కాలం నాటి అతిపురాతన శివాలయం శిథిలావస్థకు చేరుకోగా గంగం నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో ఆయల కమిటీ ప్రజల సహకారంతో పునరుద్ధరణ పనులు చేపట్టారు. కాగా, వీరాంజనేయ పద్మశాలి పొదుపు సంఘం రూ.50,116లు విరాళంగా ఆలయ కమిటీకి శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో దాతలు నాగభూషణం, ఉప్పలయ్య, వీరమల్లు, శ్రీహరి, లక్ష్మీనారాయణ, రాజు, రమణ, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

రిజర్వాయర్ ద్వారా అన్ని చెరువులు నింపాలి



చిల్పూరు: దేవాదుల ప్రాజెక్టు మల్లన్నగండి రిజర్వాయర్ ఎడమ తూము ద్వారా కాల్వలకు నీళ్లు వదిలి మండలంలోని అన్ని చెరువులు, కుంటలు నింపాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు రాపర్తి రాజు ప్రభుత్వాన్ని కోరారు. మండల కేంద్రంలో కమిటీ సభ్యుడు ఆవుల ప్రభాకర్ అధ్యక్షతన పార్టీ మండల కమిటీ సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ మండలం చుట్టూ రిజర్వాయర్లు ఉన్నప్పటికీ రైతుల పంటలకు సాగునీరు అందడం లేదన్నారు. వెంటనే పెండింగ్‌లో ఉన్న గౌరవెల్లి ప్రాజెక్టు పనులను పూర్తి చేసి సాగునీరు అందివ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమావేశంలో సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మునిగెల రమేష్, మండల కార్యదర్శి సాతం రమేష్, మండల కమిటీ సభ్యులు కన్నెబోయిన రవియాదవ్ పాల్గొన్నారు.

జనగామ: వాస్తు గణపతి ఆలయంలో పూజ చేస్తున్న డీసీపీ రాజమహేంద్ర నాయక్



పాలకుర్తి టౌన్: వల్మిడి సీతారామచంద్రస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి దంపతులు



జనగామ: చెన్నకేశవ ఆలయంలో..



జనగామ: ఉత్తర ద్వారం ద్వారా వెళ్తున్న భక్తులు



ఘనంగా వైకుంఠ ఏకాదశి పూజలు

పవిత్ర ధనుర్మాస వైకుంఠ ఏకాదశి సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఆలయాల్లో శుక్రవారం భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఉత్తర ద్వారం ద్వారా ప్రజాప్రతినిధులు, అధికారులు, భక్తులు స్వామివార్లను దర్శించుకుని విశేష పూజలు చేపట్టారు. ఆలయాల వద్ద పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని ఆలయాల్లో భక్తుల తాకిడితో ఆధ్యాత్మిక సందడి నెలకొంది.

\- సాక్షి నెట్‌వర్క్



లింగాలఘణపురం: నవాబుపేట కోదండరామస్వామి ఆలయంలో పూజ చేస్తున్న భక్తులు



చిల్పూరు: బుగులు వేంకటేశ్వర ఆలయంలో వైకుంఠ ద్వార దర్శనాన్ని ప్రారంభిస్తున్న ఆలయ చైర్మన్ శ్రీధర్‌రావు, ఈఓ లక్ష్మీప్రసన్న



చిల్పూరు: పూజ చేసుత్తున్న భక్తులు



జనగామ: వేంకటేశ్వర ఆలయంలో..



రఘునాథపల్లి: కోమల్ల ఆలయంలో..



సన్మానం పొందిన పోలీసు అధికారులతో ఈఓ



జఫర్‌గఢ్: కూనూర్‌లో శ్రీరంగనాథస్వామి ఉత్సవ విగ్రహాలతో ప్రదక్షిణ చేస్తున్న భక్తులు



స్టేషన్‌ఘన్‌పూర్: శివునిపల్లిలో..



పాలకుర్తి టౌన్: సోమేశ్వరాలయంలో..



స్టేషన్‌ఘన్‌పూర్: తాటికొండ సీతారామచంద్రస్వామి దేవాలయంలో..



నర్మెట: వేంకటేశ్వరాలయంలో పూజచేస్తున్న సీఐ

ఆవిష్కరణలవైపు పయనించాలి



దేవరుప్పుల: విద్యార్థి దశ నుంచి ఆసక్తి కలిగిన రంగాల్లో నూతన ఆవిష్కరణకు చేపట్టే దిశలో పయనించాలని ఫాదర్ దిలీప్‌కుమార్ సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని బాలయేసు ఇంగ్లిష్ మీడియం హైస్కూల్‌లో ఇటీవల జడ్చర్లలో నిర్వహించిన సైన్స్ ఎగ్జిబిట్ స్టేట్ మీట్‌లో ప్రతిభ కనబర్చిన అలికట్టె స్నిగ్ధత, కున్సోత్ ముకుల్‌లను కరస్పాండెంట్ బ్రదర్ జేసురాజు ఆధ్వర్యంలో జ్ఞాపికలను అందించి సన్మానించారు. విద్యార్థుల అభ్యున్నతి కోసం పాటుపడుతున్న ఉపాధ్యాయులు ఎస్.మదన్‌మోహన్, మాధవి, ఉషాశ్రీ, ప్రియాంకలను పాఠశాల యాజమాన్యం జ్ఞాపికలతో అభినందించింది.

రాష్ట్రస్థాయిలో విద్యార్థి ప్రతిభ



బచ్చన్నపేట: మండలంలోని పడమటికేశ్వాపూర్ జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల 9వ తరగతి విద్యార్థి మాచర్ల చందు మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్లలో జరిగిన రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో ఉత్తమ ప్రతిభ కనబరిచి తృతీయ బహుమతి గెలుచుకున్నాడు. ఈ సందర్భంగా శుక్రవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రతిభ కనబరిచిన చందును హెచ్ఎం జాటోత్ విజయ, గైడ్ టీచర్ లలిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు సన్మానించి అభినందించారు.

ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలి

రఘునాథపల్లి: విద్యార్థులు కష్టపడి చదువుతూ ఉన్నత లక్ష్యాలను ఎంచుకుని ముందుకెళ్తే ఆశయాలు నెరవేరుతాయని లయన్స్ క్లబ్ వ్యవస్థాపకుడు మర్కాల యాదిరెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో లయన్స్ క్లబ్ ఆఫ్ రఘునాథపల్లి స్టేషన్ ఆధ్వర్యంలో లయన్ హరిశంకర్‌రెడ్డి సహకారంతో పదోవ తరగతి విద్యార్థులకు ఆల్‌ఇన్‌వన్ స్టడీ మెటీరియల్ బహుకరించారు.

సమాజ హితం కోసం పాటుపడాలి



మాట్లాడుతున్న చంద్రశేఖర్

● నవయుగ యూత్ అసోసియేషన్ ప్రతినిధి కేమిడి చంద్రశేఖర్

దేవరుప్పుల: విద్యార్థి దశ నుంచే సమాజ హితం కోసం యువత చైతన్యవంతులై పాటుపడాలని నవయుగ యూత్ అసోసియేషన్ ప్రతినిధి కేమిడి చంద్రశేఖర్ సూచించారు. శుక్రవారం మండలంలోని చిన్నమడూరు హైస్కూల్‌లో స్వామివివేకానంద జయంతి ముందస్తు ఉత్సవాలను పురస్కరించుకుని నవయుగ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. విద్యార్థులకు వివేకానందుని జీవిత చరిత్ర, తద్వారా సమాజాభివృద్ధిలో యువత కీలక పాత్రపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వివేకానంద జీవిత చరిత్రపై విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. యూత్ సభ్యులు కోల అంజనీ కుమార్, ముసిగుంపుల గుణప్రసాద్, ఉదయ్ పాల్గొన్నారు.

ఏబీవీపీ ఆధ్వర్యంలో..

జనగామ రూరల్: ఏబీవీపీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఎస్ఆర్ డిగ్రీ కళాశాలలో స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ తోట హృతిక్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఉమర్, సాయి దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

రైతు భరోసా ఎకరాకు రూ.15 వేలు అందజేయాలి

రఘునాథపల్లి: ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీ మేరకు ఎకరాకు రూ.15 వేలు రైతు భరోసా ఇవ్వాలని బీజేపీ మండల అధ్యక్షుడు పుప్పాల వేణుకుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని కిసాన్‌మోర్చా మండల అధ్యక్షుడు తోట మహేష్‌యాదవ్ ఆధ్వర్యంలో శుక్రవారం తహసీల్దార్ ఎండీ మోహిస్సన్‌కు వినతి పత్రం అందజేశారు. ముత్యాలు యాదవ్, బోళ్ల అఖిల్, మంద రాములు, ఉడుత తదితరులు పాల్గొన్నారు.

సన్మానం



పాలకుర్తి: మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని గ్వాలియర్‌లో ఈనెల 8వ తేదీ వరకు జరిగిన జాతీయ స్థాయి జానపద నృత్యపోటీల్లో వావిలాల జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచి 5వ స్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా శుక్రవారం ప్రతిభ కనబరిచిన విద్యార్థులు, ఉపాధ్యాయులను విద్యాధికారులు తదితరులు అభినందించి ఘనంగా సన్మానించారు.

అవకతవకలను సహించం

● ఏపీడీ చంద్రశేఖర్



కొడకండ్ల: జాతీయ ఉపాధి హామీ పథకం పనుల్లో అవకతవకలను సహించమని ఏపీడీ చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో 15వ విడుత సామాజిక తనిఖీ ప్రజావేదికలో ఆయన మాట్లాడారు. జాతీయ ఉపాధి హామీ పనులను పారదర్శకంగా నిబంధనల ప్రకారం చేయాలని, నిబంధనలు విరుద్ధంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవన్నారు. ప్రభుత్వం నిరుపేద కూలీల సంక్షేమం కోసం నిర్వహిస్తున్న ఉపాధి పనులను సమర్థవంతంగా నిర్వహిస్తూ ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా సిబ్బంది పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా సామాజిక తనిఖీ బృందం గ్రామాల వారీగా నివేదికలను వివరించారు. పెద్దబాయితండ పంచాయతీ కార్యదర్శి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ వసూలు చేసిన పన్నులను జీపీ అకౌంట్‌లో జమ చేయకుండా నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నందున చర్యలు తీసుకోవాలని గిరిజనులు ఏపీడీకి పీర్యాదు చేశారు. ఈజీఎస్ రాష్ట్ర డైరెక్టర్ అందె యాకయ్య, క్యూసీ రాజవర్ధన్, డీవీసీ సంధ్య, సీఓ ప్రణయ్, ఎంపీడీఓ నాగశేషాద్రిసూరి, ఎపీఓ కుమారస్వామి, ఎంపీఓ ఇందిర పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీలు అమలు చేయాలి

● ఐద్వా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఇర్రి అహల్య, ఎండీ షబానా



మాట్లాడుతున్న షభానా

జనగామ రూరల్: కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని ఐద్వా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఇర్రి అహల్య, ఎండీ షబానా డిమాండ్ చేశారు. శుక్రవారం బండ రమాదేవి అధ్యక్షతన జనగామలో జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. బస్సుల సంఖ్య తక్కువగా ఉండటంతో ఉచిత బస్సు ప్రయాణంలో మహిళలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. వెంటనే బస్సుల సంఖ్యను పెంచాలన్నారు. సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు పందిళ్ళ కళ్యాణి, చింతల శ్రీలత, ఎర్ర అనిత, మానేపల్లి నిర్మల, మట్టెల శోభ, మమత, ఎం.జయ కదారి సుజాత, బి.సునంద,బి శోభారాణి, అంజమ్మ బేబీ పాల్గొన్నారు.

మరోసారి వివాదాస్పదంగా తెలంగాణ తల్లి విగ్రహగద్దె

తాణాకు చేరిన నేపథ్యంలో నోటీసులు జారీ

దేవరుప్పుల: కామారెడ్డిగూడెం ఎస్సీ కాలనీలో తెలంగాణ తల్లి విగ్రహం గద్దె వద్ద ఎవరూ ఎలాంటి కార్యక్రమాలు చేపట్టవద్దని స్థానిక జీపీ శుక్రవారం నోటీసులు జారీ చేయడంతో మరోమారు వివాదస్పదంగా మారింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో అంబేడ్కర్ విగ్రహ ఏర్పాటుకు నిర్మాణం తలపెట్టిన గద్దెపై కాకుండా బస్‌స్టేజీ వద్ద పెద్ద ఎత్తున విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఎస్సీకాలనీలోని గద్దె తామే నిర్మించామనే భావనతో బీఆర్ఎస్ నాయకులు తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటుకు శ్రీకారం చుట్టగా అధికారం కోల్పోయిన తరుణంలో ప్రత్యర్థ పార్టీల అభ్యంతరంతో వివాదస్పదంగా మారింది విదితమే. ఈ విషయమై బీఆర్ఎస్ ఆందోళనలతో ఎట్టకేలకు గ్రామ సమక్షంలో రాజకీయాలక తీతంగా సమస్యకు పరిష్కారం కలిగినట్టయింది. ఐతే ఇటీవల ముసుగు వేసి ఉన్న తెలంగాణ తల్లి విగ్రహం గద్దె చుట్టూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో గ్రానైట్ వేసేందుకు యత్నించగా కాంగ్రెస్ శ్రేణులు అడ్డుకునే చర్యలతో మరోసారి వివాదస్పద గద్దె విషయం స్థానిక పోలీస్‌స్టేషన్‌కు చేరింది. ఈ విషయమై ఎస్సై ఊర సృజన్‌కుమార్ మండల పంచాయతీ అధికారి టి.సురేష్‌కుమార్ సమక్షంలో ఇరువర్గాల వారిని పిలిపించి నిబంధనల మేరకు తగిన అనుమతులు ఉంటే తప్ప ఎలాంటి నిర్మాణాలు చేపట్టవద్దని సూచించారు. ఈ తరుణంలోనే కామారెడ్డిగూడెం ఎస్సీ కాలనీలో నిర్మించిన గద్దె (తెలంగాణ తల్లి విగ్రహం ఉన్న)కు గ్రామ పంచాయతీ నుంచి అనుమతులు లేవని, ఇక్కడ ఎలాంటి కార్యకలాపాలు చేపట్టినా చట్టరీత్యా చర్యలు అనివార్యమని గ్రామ కార్యదర్శి అంజలి పేరిట నోటీసులు జారీ చేస్తూ అతికించడం కొసమెరుపు.

ప్రతిఒక్కరూ ఆత్మవిశ్వాసంతో పనిచేయాలి

స్టేషన్‌ఘన్‌పూర్: ఏ రంగంలోనైనా ఉద్యోగులు ఆత్మవిశ్వాసంతో పనిచేయాలని, ఆత్మవిశ్వాసం కోల్పోతే సరైన నిర్ణయాలు తీసుకోలేమని ఎన్పీడీసీఎల్ స్టేషన్‌ఘన్‌పూర్ డీఈ వై.రాంబాబు అన్నారు. ఘన్‌పూర్ డివిజన్ కార్యాలయంలో బీసీ విద్యుత్ ఉద్యోగులకు సంబంధించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను, డైరీలను శుక్రవారం ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. మనకు ఎదురయ్యే పరిస్థితులను మనం నియంత్రించలేమని, అయితే ఆ పరిస్థితులను ఎలా ప్రతిస్పందిస్తామన్నది మన చేతుల్లోనే ఉంటుందన్నారు. ఏడీఈ రణధీర్‌రెడ్డి, ఏఈలు లక్ష్మీనారాయణ, భువనేశ్వరి, శివకుమార్, విశ్వసాహితి, బీసీ విద్యుత్ ఉద్యోగుల సంఘం డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు అల్లం సదన్, వాసం శ్రీదర్‌పటేల్, సహాయ అధ్యక్షుడు ఎండీ.అన్వర్‌పాషా, వర్కింగ్ ప్రెసిడెంట్ సందీప్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడలకు రూ.40వేల సాయం

లింగాలఘణపురం: సంక్రాంతి పర్వదినాన్ని పురష్కరించుకొని లింగాలఘణపురం, వనపర్తి గ్రామాల్లో యువకులు నిర్వహించే క్రికెట్ క్రీడోత్సవాలకు మాజీ జెడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి ఒక్కొక్క గ్రామానికి రూ.20వేల చొప్పున రూ.40వేల సాయం చేసి క్రీడాకారులను ప్రోత్సహించారు. ఈ ఉపేందర్‌రెడ్డి, శ్రీనివాసురెడ్డి, సాగర్, మనోజ్, అభిలాష్‌రెడ్డి, సందీప్, లింగాలఘణపురం క్రీడాకారులు తదితరులు ఉన్నారు.

పాఠశాలలో హిందీ దివస్



చిల్పూరు: మండలంలోని రాజవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ప్రపంచ హిందీ దివస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం, మండల విద్యాధికారి గోవర్ధన్ మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులు నూతన సంవత్సర క్యాలెండర్‌ను హిందీలో తయారు చేశారని తెలిపారు. ఈ క్యాలెండర్‌లో ప్రతీ నెలలో వచ్చే ముఖ్యమైన పండగలను డ్రాయింగ్ వేసి ప్రదర్శించారన్నారు. ఉపాధ్యాయులు పోగుల కిషన్‌కుమార్, శ్రీనివాస్, శౌరీల, శ్రీదేవి పాలొంగన్నారు.

పశువైద్య శిబిరాలను వినియోగించుకోవాలి

జఫర్‌గఢ్: పాడి రైతులు పశువైద్య శిబిరాలను వినియోగించుకోవాలని మండల పశువైద్యాధికారి సీహెచ్ రజిత, ఉప్పుగల్లు పశువైద్యాధికారి శ్రీనాథ్ కోరారు. జిల్లా పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యాన మండలంలోని సూరారం గ్రామంలో పశువైద్య శిబిరాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లింగనిర్ధారణ వీర్యంతో పశువులకు కృత్రిమ గర్భధారణ చేస్తే ఆడదూడలే పుడతాయన్నారు. శిబిరంలో పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు.

సంక్షిప్త సమాచారం

కేసుల కొట్టివేతపై హర్షం

దేవరుప్పుల: బీఆర్ఎస్ పాలనలో పెట్టిన అక్రమ కేసులు చట్టబద్ధంగా విచారణ చేపట్టి కొట్టివేయడంపై కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నల్ల శ్రీరామ్, సీనియర్ నాయకుడు రామచంద్రునాయక్ శుక్రవారం హర్షం వ్యక్తం చేశారు.

జయప్రదం చేయాలి

స్టేషన్‌ఘన్‌పూర్: ఇప్పగూడెంలో డీవైఎఫ్ఐ, పీఎన్ఎం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఇప్పగూడెం, అక్కపెల్లిగూడెం, రంగరాయగూడెం, కోమటిగూడెం గ్రామాలస్థాయిలో ఈనెల 12, 13వ తేదీరల్లో నిర్వహించనున్న సంక్రాంతి క్రీడలు, సాంస్కృతిక కళారూపాలలో క్రీడాకారులు, యువత పాల్గొని జయప్రదం చేయాలని పీఎన్ఎం, డీవైఎఫ్ఐ గ్రామ కార్యదర్శులు లింగనబోయిన శ్రీకాంత్, నీరటి సంపత్ కోరారు. ఇప్పగూడెంలో శుక్రవారం వారు మాట్లాడారు. గ్రామంలో తీగారం నర్సయ్య, లింగనబోయిన వెంకటయ్య స్మారకార్థం సంక్రాతి క్రీడోత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

జీపీ, దుర్గమ్మ గుడి స్థలాన్ని రక్షించాలి



బచ్చన్నపేట: మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ, దుర్గామాత ఆలయ స్థలాన్ని రక్షించాలని పలువురు నాయకులు కోరారు. ఈ మేరకు శుక్రవారం మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ పులిగిల్ల పూర్ణచందర్, మాజీ సర్పంచ్ వడ్డెపల్లి మల్లారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

సమాజంలో ఉపాధ్యాయుల బాధ్యత కీలకం

పాలకుర్తి టౌన్: సమాజంలో ఉపాధ్యాయుల బాధ్యతలు చాల కీలమైనవని పాలకుర్తి ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్ఎం పాయం శోభారాణి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్వయంపరిపాలన దినోత్సవంలో విద్యార్థులే ఉపాధ్యాయులై వివిధ సజెక్టులను బోధించారు.

జలప్రసాదం ప్రారంభం

చిల్పూరు: చిల్పూరు ఆలయానికి భక్తులు మాచర్ల సత్యనారాయణ-స్వరూపరాణి (వరంగల్), చిందం శ్రీనివాస్-చిత్రరేఖ(కరీంనగర్) బహూకరించిన జలప్రసాదాన్ని శుక్రవారం ఆలయ ఈఓ లక్ష్మీ ప్రసన్న, చైర్మన్ శ్రీధర్‌రావు, ధర్మకర్తలు ప్రారంభించారు. ఆలయ గర్భగుడిలో మూలమూర్తుల అలంకరణకు పలువురు దాతలు విరాళం అందజేసినట్లు వారు తెలిపారు.

పాఠశాలల పరిరక్షణే ధ్యేయం



లింగాలఘణపురం: ఉపాధ్యాయులంతా ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణే ధ్యేయంగా పని చేయాలని ప్రొగ్రెసివ్ రికగ్నైజ్ టీచర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎమ్మార్సీలో ఇటీవల డీఎస్సీలో నియామకమైన ఉపాధ్యాయులకు ఉపాధ్యాయుల సేవా పుస్తకాల పంపిణీ నిర్వహించారు.

డ్రంకెన్ డ్రైవ్‌లో జైలు

లింగాలఘణపురం: డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడిన మండలంలోని ఈదవెన్నుకు చెందిన ముసుకు చంద్రబాబుకు జడ్జి రూ.1,500 జరిమానాతోపాటు మూడు రోజుల జైలు శిక్ష విధించినట్లు ఎస్సై శ్రావణ్‌కుమార్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ గురువారం రాత్రి మండలంలోని కుందారం క్రాస్ వద్ద డ్రంకెన్‌డ్రైవ్ నిర్వహిస్తుండగా చంద్రబాబు నేను సర్పంచ్‌ను ఎలా ఆపుతారని పోలీసుల పట్ల దురుసుగా ప్రవర్తించడంతో జడ్జి ఎదుట ప్రవేశపెట్టగా శిక్ష విధించినట్లు చెప్పారు.

పాఠశాలల్లో ముందస్తు సంక్రాంతి సంబురాలు

సాక్షి నెట్‌వర్క్: జిల్లా వ్యాప్తంగా శుక్రవారం పాఠశాలల్లో ముందస్తు సంక్రాంతి సంబురాలను నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలల ఆవరణలో విద్యార్థులు ముగ్గులు వేసి గాలిపటాలు ఎగురవేశారు. అనంతరం ముగ్గుల పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థినులకు బహుమతులు అందజేశారు. ఆయా కార్యక్రమాల్లో హెచ్ఎంలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



జనగామ రూరల్: వడ్లకొండ పాఠశాలలో బహుమతులు అందుకున్న విద్యార్థులతో డీఈఓ రమేశ్



జనగామ: సరస్వతి శిశుమందిర్‌లో..



కొడకండ్ల: ముగ్గులు వేస్తున్న విద్యార్థులు



బచ్చన్నపేట బిషప్ తుమ్మబాల పాఠశాలలో..



దేవరుప్పుల: మాధాపురం హైస్కూల్‌లో..

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
కె. మల్లేశ్ (S.R) : 9849921793 (జనగామ)
ఎన్. అనిల్ (S.R) : 9949363827 (పాలకుర్తి)
ఎల్. అనిల్ (S.R) : 8074977328 (స్టే॥ ఘన్‌పూర్)